

సిరిసిల్ల రూరల్: రామచంద్రపూర్‌లో కేటీఆర్‌కు మద్దతు తెలుపుతున్న మైనార్టీలతో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ మానస, ఏఎంసీ చైర్ పర్సన్ సరస్వతి, నేతలు



మల్లాపూర్‌లోని ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని సర్పంచ్ పరశురాములు, బీఆర్‌ఎస్ నేతలు రమణారావుకు అందిస్తున్న శ్రీకృష్ణ యాదవ సంఘ సభ్యులు

# అభివృద్ధి ప్రదాతకు మద్దతుల వెల్లువ

- కేటీఆర్‌కే పట్టం కడుతామంటున్న సిరిసిల్ల ప్రజానీకం
- కుల సంఘాల ఏకగ్రీవ తీర్మానం
- గ్రామాల్లో ఇంటింటా ప్రచారం





గంభీరావుపేట: నాగంపేటలో ఓటు అభ్యర్థిస్తున్న మండలాధ్యక్షుడు, సెస్ డైరెక్టర్, నేతలు, దమ్మన్నపేటలో కేటీఆర్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 5: సిరిసిల్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల తారక రామారావుకు కులమతాలకు అతీతంగా సంపూర్ణ మద్దతు లభిస్తున్నది. తంగళ్లపల్లి మండలంలో ఇప్పటికే వడ్డెర సంఘం సంపూర్ణ మద్దతు తెలిపి ఏకగ్రీవ తీర్మానం చేసి, రూ.10,116 నామినేషన్ల ఖర్చుకు ఇచ్చారు. తంగళ్లపల్లిలోని బాబాజీ కులస్తులు కేటీఆర్‌కు ఏకగ్రీవ తీర్మానం చేసి నామినేషన్ ఖర్చులు అందించారు. కస్బెకట్కూర్‌లోని గౌడ, యాదవ సంఘ సభ్యులు బీఆర్‌ఎస్ కార్యాలయానాకా తరలివచ్చి, సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆదివారం తంగళ్లపల్లి మండలం మల్లాపూర్‌కు చెందిన శ్రీకృష్ణ యాదవ సంఘ సభ్యులు మంత్రి కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ తీర్మాన పత్రాన్ని సర్పంచ్ పరశురాములు, బీఆర్‌ఎస్ నేత రమణారావుకు అందించారు. మంత్రికేటీఆర్‌కు లక్షకుపైగా మెజార్టీ అందించేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. రామచంద్రంపూర్‌లో మైనార్టీలు మంత్రికేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు పలికారు. ఈసందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడిగెల మానస, ఏఎంసీ చైర్ పర్సన్ పూసపల్లి సరస్వతి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, బీఆర్‌ఎస్ సీనియర్ నేతలు పుర్మాణి రాంలింగారెడ్డి, పడిగెల రాజు, పబ్బతి విజయేందర్‌రెడ్డి మంత్రికేటీఆర్‌ను భారీ మెజారిటితో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేరెళ్ల సింగిల్‌విండో చైర్మన్ కోడూరి భాస్కర్‌గౌడ్, సర్పంచ్ స్రవంతి, భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ కోడి అంతయ్య, మీసాల కళ, కృష్ణ, దాసరి ఆనందం, చక్రపాణి, అనిల్, మహేశ్, గోపాల్, రామచంద్రపూర్, మైనార్టీలు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీ ఇవ్వాలి..

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 5: నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన అభివృద్ధిని చూసి మరో మారు భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు తిమ్మాపూర్, దుమాల, బండలింగంపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఇక్కడ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, వైస్ ఎంపీపీ కదిరె భాస్కర్‌గౌడ్, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్, అందె సుభాష్, మాజీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, కొలనూరి శంకర్, గుర్రం భరత్, బట్టు రాజు, నిమ్మల బాబు, రేండ్ల మధు, గోపాల్, చందు, బాల్‌రాజు తదితరులు ఉన్నారు.



సిరిసిల్ల టౌన్: మూడో వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి తదితరులు

## మంత్రి కేటీఆర్‌కు పట్టం కడుదాం

గంభీరావుపేట, నవంబర్ 5: గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను స్వాగతిస్తూ మంత్రి కేటీఆర్‌కు పట్టం కడుదామని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు పిలుపునిచ్చారు. మండలంలోని నాగంపేట, దమ్మన్నపేట గ్రామాల్లో ఆదివారం కేటీఆర్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆసరా పింఛన్, రైతు బంధు పథకాలపై అవగాహన కల్పిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొత్తింటి హన్మంతరెడ్డి, ఆర్‌బీఎస్ కన్వీనర్ రాజేందర్, సర్పంచ్ సిరిగిరి లక్ష్మి, ఉపసర్పంచ్ ఆరుట్ల అంజిరెడ్డి, ఎంపీటీసీ నాగభూషణం, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, కమ్మరి రాజారాం, గంద్యాడపు రాజు, దోమకొండ ఎల్లం, రంగు దేవయ్య, వేణు, అంబర్‌సింగ్, రాజం, చెవుల మల్లేశం, రాజిరెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

## బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదిద్దాం

సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ సారథ్యంలో అమలు చేస్తున్న ఆయా సంక్షేమ పథకాల ప్రగతిని చూసి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదిద్దామని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు లింగన్నపేట గ్రామాల్లో ఆదివారం మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి అర్హులైన లబ్ధిదారులకు అందుతున్న పథకాలు, రానున్న రోజుల్లో అందనున్న పింఛన్లు, రైతు బంధు పథకాల టీషర్ట్‌లు, పోస్టర్లు పట్టుకుని ఓటర్లకు అవగాహన చేశారు. అందరి ఆశీర్వాదంతో మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

## సిరిసిల్ల పట్టణంలో..

సిరిసిల్ల టౌన్, నవంబర్ 5: సిరిసిల్ల పట్టణంలో ఆదివారం బీఆర్‌ఎస్ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మూడో వార్డులో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఇంటింటా మ్యానిఫెస్టో పత్రాలను అందిస్తూ కేటీఆర్‌కు ఓటు వేయాలని కోరారు. ఆయా వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, గాజుల బాలయ్య, గోషిక శ్రీనివాస్, సామల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు





ఎల్లారెడ్డిపేట: దుమాలలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు, గంభీరావుపేట: మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా మ్యానిఫెస్టోతో ప్రచారం చేస్తున్న కమలాకర్‌రెడ్డి, నేతలు

## యువతకు ఆదర్శం మంత్రి కేటీఆర్

- యువ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు



మండల కేంద్రంలోని యువకులతో కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, నవంబర్ 5: రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఐటీ మంత్రిగా కేటీఆర్ పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు తెలిపారు. మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద ఆదివారం యూత్ సభ్యులు ఏర్పాటు చేసుకున్న సమావేశానికి కొండూరి హాజరై మాట్లాడారు. ఎల్లారెడ్డిపేటలో నిర్వహిస్తున్న యువ సమ్మేళనానికి భారీ సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేద్దామని పిలుపు నిచ్చారు. యువతకు ఉపాధి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే లక్ష్యంగా రాష్ట్ర రాజధానిలో పరిశ్రమల స్థాపనకు మంత్రి కేటీఆర్ కృషి చేస్తున్నారన్నారు. సమావేశంలో గివ్ తెలంగాణ ఫౌండేషన్ ప్రతినిధి కొండూరి సంకేత్‌రావు, మండల యూత్ అధ్యక్షుడు ఎడబోయిన రత్నాకర్, యూత్ అధ్యక్షులు, నేతలు ఉన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

వీర్నపల్లి, నవంబర్ 5: ఎల్లారెడ్డిపేటలో నేడు నిర్వహించే బీఆర్‌ఎస్ యువ ఆత్మీయ సమ్మేళనానికి యువత భారీ ఎత్తున తరలిరావాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. సీతారాంనాయక్ తండాలో కేటీఆర్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించి, ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర్నపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న రామన్నకు రానున్న ఎన్నికల్లో అండగా ఉండాలని కోరారు. సర్పంచ్ బానోత్ రవినాయక్, నాయకులుఉన్నారు.

## దుమాలలో షుగర్ పరీక్షలు

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 5: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దుమాల గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివారం గ్రామస్తులకు షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. 105 మందికి పరీక్షలు చేసి బీపీ, షుగర్ ఉన్నవారికి తగు సూచనలు చేశారు. ఇక్కడ క్లబ్ అధ్యక్షుడు పయ్యావుల రామచంద్రం, సభ్యులు నాయిని భాస్కర్‌రెడ్డి, కొలనూరి శంకర్, పెంజర్ల రవి, మహదేవ్, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## నాగంపేటలో వైద్య శిబిరం

గంభీరావుపేట, నవంబర్ 5: నాగంపేటలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు 120 మంది గ్రామస్తులకు షుగర్ నిర్ధారణ పరీక్షలు చేసి పలు సూచనలు చేశారు. ఇక్కడ లయన్స్ క్లబ్ మండలాధ్యక్షుడు లక్కిరెడ్డి సంతోష్‌రెడ్డి, కోశాధికారి చేపూరి కిషన్, సభ్యులు గొల్లపల్లి నాగరాజుగౌడ్, దోమకొండ ఎల్లం, నర్ర మహేశ్ రెడ్డి, కొలుముల శ్రీనివాస్‌రెడ్డి, పాలోజి నారాయణ, బాల్‌రెడ్డి ఉన్నారు.

## జిల్లా కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్



జిల్లా కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న అదనపు ఎస్పీ చంద్రయ్య

తెలంగాణ చౌక్, నవంబర్ 5: రానున్న అసెంబ్లీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీస్‌లు ఎల్లవేళలా తోడుంటారని అదనపు ఎస్పీ చంద్రయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుంచి పలు వార్డుల మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి, మాట్లాడారు. ప్రజలు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధైర్యంగా ఓటుహక్కు వినియోగించుకోవడమే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని పేర్కొన్నారు. టౌన్ సీఐ ఉపేందర్, ఎస్‌ఐలు రాజు, ప్రేమానందం, బీఎస్ఎఫ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.